క్లుప్తంగా

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మహిళలు

భానుపురి : ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర, కోశాధికారి మేకనబోయిన సైదమ్మ, జిల్లా ఆఫీస్ బేరర్లు సురభి లక్ష్మి, త్రివేణి, ఖాజాబీ, జిల్లా కమిటీ సభ్యురాలు నాగమణి పాల్గొన్నారు.

జ్ఞానసుందర్‌పై వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

భానుపురి : జ్ఞానసుందర్ రాజకీయ జీవితాన్ని అంతం చేస్తామని కందుకూరి సోమన్న చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సూర్యాపేట జిల్లా చైర్మన్ వీర్జాల వేణు బలరాం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుట్టుకకు మాలవాడైన జ్ఞాన సుందర్ మాదిగలకే ఎక్కువ సేవ చేశాడన్నది బహిరంగ రహస్యం అన్నారు. మాల మాదిగల ఐక్య ఉద్యమాలు చేపట్టారని చెప్పారు. బీజేపీకి మద్దతు ఇవ్వడం అంటే మనువాద రాజ్యాంగానికి మద్దతు ఇవ్వడం లాంటిదేనని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ జంగం కర్ణాకర్, సూర్యాపేట జిల్లా చైర్మన్ యశోద రవి, కో చైర్మన్ కట్టా సైదులు, కట్ట మురళి, అఖిల్, రాము, సునీత పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

అర్వపల్లి : పశువులకు వ్యాధులు సంక్రమించకుండా రైతులు తప్పనిసరిగా టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. అర్జున్ కోరారు. మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంలో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని నిర్వహించారు. పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ కేఎస్ఎస్.పద్మ, యాకయ్య, రైతులు మంచాల ఓదేలు, పెద్దసైదులు, బి.సైదులు, ఉయ్యాల రవి, కంపసాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు



సభ్యత్వం అందజేస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలంలోని పలు పాఠశాలల్లో నూతనంగా చేరిన ఉపాధ్యాయులకు శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. తొండ, జలాల్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు ఫామ్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్. సోమయ్య, మండల శాఖ అధ్యక్షుడు సీహెచ్.రవీందర్, కార్యదర్శి కె.వెంకటయ్య, ఎస్‌కే.రహీం, చల్లగుండ్ల సోమయ్య పాల్గొన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం : ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పలువురు వక్తలు అన్నారు.
మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం ఆవరణలో ధ్యానంపై 41 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో కొండా ఉపేందర్, మోత్కూరి శ్రీనివాస్, మండవ వెంకటేశ్వరరావు, లావూరి బాలాజీ, అనంతుల కృష్ణయ్య, బెల్లంకొండ సత్యనారాయణ, బుస్సా మహేష్, గజ్జి అప్పారావు, దేవరంగుల వీరన్న, సైదులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మార్కెట్ ధర చెల్లించాలి



వినతి పత్రం అందజేస్తున్న రైతులు

తిరుమలగిరి : దేవాదుల కాల్వలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం ధర చెల్లించాలని తొండ గ్రామంలో శుక్రవారం రైతులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో (2018లో) భూ సేకరణలో భాగంగా ఎకరానికి రూ.9 లక్షలు చెల్లించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ప్రకారం ఎకరాకు రూ.28 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు చెల్లించాలని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సోమిరెడ్డి, శ్రీనివాస్, రవి, వెంకన్న, యాదగిరి, సోమయ్య, కిరణ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తిరుమలగిరి : వెలిశాల గ్రామానికి చెందిన నర్సమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై చనిపోయింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుంభం సతీష్ గౌడ్ రూ.5 వేల సాయం అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలలకు మంచి రోజులు

- కొత్త ఉపాధ్యాయులతో సర్కారు బడుల్లో బోధన బలోపేతం
- తిరుమలగిరి మండలంలో 32 మంది నూతన ఉపాధ్యాయుల నియామకం



నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్న ఎంఈఓ

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలతో ప్రభుత్వ పాఠశాలలకు మంచి రోజులు వస్తున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు రావడంతో తిరుమలగిరి మండలంలోని ఎక్కువ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు ఏర్పడ్డాయి. అయితే ఉపాధ్యాయుల కొరతతో విద్యావ్యవస్థ గాడితప్పకుండా ఉండేందుకు ప్రభుత్వం ఖాళీల భర్తీ ప్రక్రియను పూర్తి చేసింది. తాజా నియామకాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తిరుమలగిరి మండలంలో 25 ఎస్‌జీటీ, 7 స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు నియామకమయ్యారు. దీంతో పాఠశాల విద్య మరింత బలపడనున్నది. మారుమూల తండా పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయుల కొరత తీరింది.

కొత్తగా నియామకాల్లో యువతే అధికం..

తిరుమలగిరి మండలంలో 35 ప్రాథమిక పాఠశాలలు, 2 ప్రాథమికోన్నత, 6 ఉన్నత, 1 కేజీబీవీ, 1 మోడల్ పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలల్లో 2482 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మండలంలో 154 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఇటీవల డీఎస్సీలో మండలంలో నియామకమైన ఉపాధ్యాయులు ఎక్కువ శాతం 35 సంవత్సరాల లోపు వారే. ఉన్నత విద్యను అభ్యసించిన వారే ఉన్నారు.

నాణ్యమైన బోధన ముఖ్యం..

ప్రతిఏడాది మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. మండలంలో ఎక్కువగా ఆవాస తండాలే ఉన్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంగ్లిష్ మీడియంలో చదివించడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. దూరభారం, ఆర్థిక భారమైనా ప్రైవేట్ పాఠశాలలకే ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. దీంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకూ తగ్గుతోంది. ప్రస్తుత డీఎస్సీలో కొత్తగా నియామకమైన ఉపాధ్యాయులు అంతా ఉన్నత విద్యను అభ్యసించిన వారే. వీరు పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో నాణ్యమైన విద్యా బోధన అందిస్తే విద్యార్థుల సంఖ్య పెరగడానికి అవకాశం ఉంది.

నాణ్యమైన విద్య అందుతుంది



ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్ అందుతున్నాయి. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి.

– ఐ.శాంతయ్య, ఎంఈఓ, తిరుమలగిరి

నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందండి



అనాజిపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

పెన్‌పహాడ్ : ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శుక్రవారం అనాజిపురంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దొడ్డు రకం వడ్లకు క్వింటాకు రూ. 2,320లు, సన్నరకం వడ్లకు అదనంగా రూ.500 బోనస్ కలిపి రూ.2,820 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అనాజిపురం గ్రామంలో సన్నరకం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు కోరగా ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. నాగులపాటి అన్నారంలో 5,100 మెట్రిక్ టన్నుల ఏఎంసీ గోదామును పరిశీలించారు. ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన గోదాము లీజును రద్దు చేసి మొత్తం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్నే నిల్వ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ అప్పారావు, తహసీల్దార్ లాల్‌నాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, ఏపీఎం అజ య్‌నాయక్, ఆర్‌ఐ రంజిత్‌రెడ్డి, వీఓఏ ధనలక్ష్మి, సంఘబంధం అధ్యక్షురాలు అన్నమేరీ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి పాటుపడాలి



మాట్లాడుతున్న బొమ్మగాని శ్రీనివాస్

భానుపురి (సూర్యాపేట) : కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడాలని గీత పనివారల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ కోరారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20వ తేదీన జరిగే సంఘం వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రేగటి లింగయ్య, సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్, బూర వెంకటేశ్వర్లు, రెడ్డిమల్ల శ్రీనివాసులు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు రూ.50 వేలు విరాళం



జాజిరెడ్డిగూడెంలో నిర్వాహకులకు రూ.50 వేలు విరాళం అందజేస్తున్న అభిషేక్‌రెడ్డి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో ఈ నెల 20న తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు సందర్భంగా కోదూరుకు చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి శుక్రవారం శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి రజక సహకార సంఘం సభ్యులకు రూ.50వేలు విరాళంగా అందజేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చేసిన పోరాటం మరువలేనిదని అభిషేక్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, సంగు జానయ్య, దాసరి సోమయ్య, నిద్ర సంపత్ నాయుడు, కోమటి సోమయ్య, మాదగాని విక్రం, నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సోమ, శుక్రవారాల్లో గర్భిణులకు వైద్యపరీక్షలు



గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నగేష్

అర్వపల్లి : అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమ, శుక్రవారాలలో గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలను నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో 30మంది గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసూతి అయ్యే వరకు ప్రత్యేక వైద్య పరీక్షలను పీహెచ్‌సీలో చేయించుకొని తమ సూచనలు పాటించాలని కోరారు. అలాగే పీహెచ్‌సీలో డెంగీ, మలేరియా, రక్తకణాలకు సంబంధించిన పరీక్షలను చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వి.లలిత, స్టాఫ్‌నర్స్ సునీత, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, ఏఎన్‌ఎంలు జ్యోతి, శ్యామల, ఆశా కార్యకర్తలు మామిడి అరుణ, మాగి స్వరూప, ఎడ్ల పుష్ప పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అర్వపల్లి : యువత మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా టీం లీడర్ ఈర్ల సైదులు కోరారు. శుక్రవారం రామన్నగూడెంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిషేధం, గంజాయి నియంత్రణ, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెన్నెల నాగరాజు, ఎం. శంకర్, గద్దం ఉదయ్, పి. శ్రీకాంత్, మేడిపల్లి వేణు, పి. ఉపేందర్, మంజుల, రాధ, స్రవంతి, శిరీష, మండల వైద్యాధికారి నగేష్, హెల్త్ అసిస్టెంట్ గిరిజ, ఆశా కార్యకర్త పొట్టిపాక శైలజ, అంగన్‌వాడీ టీచర్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం పీఆర్టీయూతోనే సాధ్యం



తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో ఓటరు నమోదు ఫారాలు పంపిణీ చేస్తున్న పీఆర్టీయూ నాయకులు

అర్వపల్లి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్టీయూ టీఎస్‌తోనే సాధ్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, తీగెల నరేష్ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డికి మద్దతుగా తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉల్లెందుల సైదులు, జలగం పురుషోత్తంల ఆధ్వర్యంలో ఓటరు నమోదు ఫారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గౌరవాధ్యక్షుడు కందుకూరి శివశంకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దండుగుల యల్లయ్య, చంద్రారెడ్డి, శంకర్, రమేష్, దయాకర్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, రవీందర్, సీనియర్ సభ్యులు వై.వెంకటేశ్వర్‌రావు, శేఖర్, హెచ్‌ఎం కె.ప్రభాకర్, రవీందర్, వెంకన్న, రవీందర్‌రెడ్డి, మల్లిఖార్జున్, కృష్ణయ్య, మురళి, శ్రీనివాస్, జితేందర్, మాధవి, నర్సయ్య, రెహనాబేగం, శంకర్‌ప్రసాద్, జహీర్‌ఖాన్, కృష్ణారెడ్డి, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ ధ్రువపత్రాలు అందజేత



ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీడీఓ

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని 29 గ్రామ పంచాయతీల్లోని మంచినీటి సహాయకులకు నాలుగు రోజులుగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ పొందిన వారికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

నాగారం : నాగారం ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన కె.మారయ్యను మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అరుణ్, శోభన్‌బాబు, చంద్రశేఖర్, సంతోష్, వెంకటేష్, అంబేడ్కర్, గోపి, నజీర్‌బాబు, శివ, ఈ–పంచాయతీ ఆపరేటర్లు చింతల సురేష్, రాధిక, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓను సన్మానిస్తున్న కార్యదర్శులు

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



మద్దిరాల : ముకుందాపురంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్



అర్వపల్లి : తిమ్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ మాజీ చైర్మన్



నూతనకల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్, తదితరులు



చివ్వెంల : ఐలాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్



ఆత్మకూర్ (ఎస్) : ఏనుబాములలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



నాగారం : పస్తాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య

మద్దిరాల : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శుక్రవారం ముకుందాపురంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఏఓ అనిషా రూహి, ఏపీఎం మైసయ్య, ఏఈఓ ఆయుషా, సీసీ రమేష్, రైతులు సొడం శ్రీనివాస్, సందీప్‌రెడ్డి, రాజేశ్వరి, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ హసీం, ఇన్‌చార్జ్ తహసీల్దార్ హరిచంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం ఏనుబాముల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మంజుల, ఐకేపీ సీసీ చందు నాయక్, నాగమణి, గౌస్యా, వాణి, శోభ, సునీత, లత, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తిమ్మాపురం పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో సంఘబంధం–2 ఆధ్వర్యంలో ఐకేపీ రెండో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఐకేపీ ఆధ్వర్యంలో గ్రామంలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మల్లేష్, మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, సీసీ నగేష్, రత్నం లక్ష్మాజీ, ఈదునూరి సంతోష్, సంఘబంధం అధ్యక్షురాలు బొడ్డు స్వప్న, బొల్లం పరిమిత, వీఓఏ దేవరకొండ విజయ, పి.ఉమాదేవి, ఎస్.నాగమ్మ, బీరవోలు వాసుదేవరెడ్డి, గోలి కోటిరెడ్డి, రత్నం సంతోష్, బాలరాజు, వెంకన్న, గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

నాగారం : రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం పస్తాల గ్రామంలో ఎంఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. 17శాతంలోపు తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడారి వీరస్వామి, నాతి అంజయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, పన్నాల రమామల్లారెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, బండపల్లి యాదగిరి, గుగులోతు కృష్ణ పాల్గొన్నారు.

చివ్వెంల : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ క్రిష్ణయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఐలాపురం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులను దళారుల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం కేంద్రాలను నిర్వహిస్తోందన్నారు. నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం సైదయ్య, సీసీలు ఉపేందర్, వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేద్దాం

కోదాడరూరల్ : పీడీఎస్‌యూ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 20న నిర్వహించబోయే సంఘం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దామని ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు డి.వేణు అన్నారు. శుక్రవారం కోదాడలో కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనానికి ప్రొఫెసర్ ఖాసీం హాజరవుతారని తెలిపారు. అదే విధంగా ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఈ నెల 24న రెండు తెలుగు రాష్ట్రాల అర్ధశతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనానికి పీడీఎస్‌యూ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు హాజరు కావాలని అన్నారు. కార్యక్రమంలో అక్షయ్, ప్రసాద్, రాఖీ, శివ, భరత్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి



మాట్లాడుతున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

కోదాడరూరల్ : రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న స్కీం వర్కర్లు, మధ్యాహ్న భోజన, అంగన్‌వాడీ, ఆశ, ఇతర కార్మికులకు కనీస వేతనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, వారికి వేతనాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసరాల ధరలను తగ్గించాలని కోరుతూ ఈ నెల 17 నుంచి 28 వరకు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిర్వహించబోయే ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాంబాబు, కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, శ్రీనివాస్, సోమయ్య, ముత్యాలు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఏడీఈ

పెన్‌పహాడ్ : విద్యుత్ సరఫరాలో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సూర్యాపేట రూరల్ ఏడీఈ రాములునాయక్ తెలిపారు. శుక్రవారం దూపహాడ్ సబ్ స్టేషన్‌లో రూ. కోటి 20లక్షల వ్యయంతో 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి మాట్లాడారు. సబ్‌స్టేషన్ పరిధి లోని దూపహాడ్, లింగాల, న్యూబంజారాహిల్స్ తండా, జల్మాలకుంట తండా, చినగారకుంట తండా, చిన సీతారాంతండా గ్రామాల్లో విద్యుత్ లోవోల్టేజీ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏడీఈ ఇందిరారెడ్డి, ఏఈలు శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో తెగుళ్ల నివారణ



వరి పంటను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారి

పెన్‌పహాడ్: వరి పంటలో సస్యరక్షణ చర్యలతో తెగుళ్లను నివారించవచ్చని కేవీకే శాస్త్రవేత్తలు కిరణ్, ఆదర్శ్, మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మాపురంలో వరి పంటలను పరిశీలించి మాట్లాడారు. వాతావరణ మార్పుల వల్ల వరి పంటలకు ఆకు ఎండు తెగులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. దీంతో దిగుబడి తగ్గి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. రైతులు చీడ, పీడల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు బద్రు, కనకయ్య, నాగు, ప్రతాప్‌రెడ్డి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపించాలి



ఓటరు నమోదు ఫారాలతో ప్రచారం చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

అర్వపల్లి : టీఎస్ యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని తిరిగి రెండోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాకి శీనయ్య, నోముల వెంకటేశ్వర్లు కోరారు. నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌తోపాటు వివిధ పాఠశాలల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చొల్లేటి వెంకటేశ్వర్లు, జటంగి నాగయ్య, కోటమర్తి వీరన్న, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐడీ కార్డులు, బెల్ట్‌లు పంపిణీ

చిలుకూరు : ఆచార్యులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన ఆలోచన ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి నాగరాజు, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ యూనియన్ కోదాడ డివిజన్ అధ్యక్షుడు పిల్లుట్ల వెంకన్నతో పాటు పాఠశాల పూర్వ విద్యార్థులు శుక్రవారం ఐడీ కార్డులు డైరీలు, బెల్ట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కోదాడ రూరల్ : రెండు రోజులుగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన కళా ఉత్సవ్ పోటీల్లో కోదాడ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థులు పి.అక్షయ్, ఎస్‌డీ.సాదిక్, పి.హరీష్‌లను శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, హెచ్‌ఎం మార్కేండేయులు అభినందించారు.